# మేకులతో సిలువకు బిగించబడుట

సిలువ అనే అంశాన్ని పూర్తిగా ముగించలేం. యేసు శ్రమ పొందడం, సిలువపై మరణించడం అనే సంఘటనలను గూర్చిన నీ గ్రహింపును అధికం చేయడానికి సహాయంగా, ఈ క్రింది పదాల పఠనం అందించబడుతుంది.

## సిలువ యొక్క తలంపులు

### గొల్గొతా

యెరూషలేము ప్రాకారము వెలుపల ప్రభువైన యేసును సిలువ వేసిన స్థలం అరామి మాటలో గొల్గొతా అని పిలువబడింది (మత్తయి 27:33), "కపాలము" అని అర్థం. అరామి పదం *(galal)* గలాల్ అనే హెబ్రీ క్రియా వాచకంనుండి వచ్చింది, పుర్రె యొక్క ఆకారమును బట్టి దానికి "చుట్ట" అని అర్థం. మత్తయి, మార్కు, యోహానులు "కపాలము" *"kranion"* అని అర్థమిచ్చే గొల్గొతా అనే ఈ పదాన్ని తర్జుమా చేశారు. "కపాలము" అనే దానికి లాటిన్ మాట *"calvaria"* లాటిన్ వాల్గేట్ తర్జుమాకు జెరోమ్ ఈ పదాన్ని వినియోగించాడు. King James Version తర్జుమా దారులు జెరోమ్ యొక్క లాటిన్ బైబిలుచే ప్రభావితం చేయబడినట్టున్నారు, ఎందుకంటె లూకా 23:33ను లూకా యొక్క గ్రీకు పదం *kranion*న్ను లాటిన్ మాటను ఆంగ్లీకరించి "కల్వరి" ("Calvary") అని వ్రాసారు. తెలుగులో "కపాలమనబడిన" అనే తర్జుమా చేశారు.

అనేకమైన పుర్రెలు అక్కడ పడియుంటాయి గనుక "గొల్గొతా" అని పేరు పెట్టారని జెరోమ్ అంటాడు. "ఆ స్థలం అలా ఎందుకు పిలువబడిందంటే, దాని ఆకారం పుర్రెను పోలియున్నదని" థేయర్ అన్నాడు.[1] యెరూషలేముకు వెలుపల పుర్రె ఆకారమును పోలిన కొండ, నేడు "గోర్డన్స్ కల్వరి" అని పిలువబడే స్థలంలో యేసు సిలువ వేయబడ్డాడని అనేకులు అనుకొంటూ ఉంటారు.

### గ్రహణం

మత్తయి 27:45 యిలా అంటుంది, "మధ్యాహ్నము మొదలుకొని మూడు గంటల వరకు ఆ దేశమంతటను చీకటికమ్మెను" యూదుల పస్కా సమయములో ప్రభువైన యేసు మరణించారు (మత్తయి 26:2), అది పౌర్ణమి కాలం. ప్రకృతిని బట్టి, సూర్యునినుండి భూమికి వ్యతిరేకమైన దిశలో చంద్రుడున్నప్పుడు సూర్య గ్రహణం సంభవించదు. గనుక, ప్రభువైన యేసు మరణ సమయంలో సహజమైన సూర్య గ్రహణం వలన చీకటి ఏర్పడిందనే నిర్ధారణ అసాధ్యం. పైగా, ఒకవేళ సహజమైన గ్రహణమే సాధ్యమయ్యిందనుకో, అది కేవలం కొద్ది నిమిషాలుపాటు మాత్రమే ఉంటుంది గాని, మూడు గంటలసేపు ఉండదు.

ఆల్బర్ట్ బారీనెస్ షెగియన్ అనే ఒక పేగన్ ఖగోళ శాస్త్రజ్ఞుని కోట్ చేసి, తిబెరయ ఏలుబడిలో పదునాలుగవ సంవత్సరమందు “ఎన్నడే ఎరుగనంత మహా గొప్ప గ్రహణం ఏర్పడింది … ఆ పగలు ఎంత చీకటిగా మారి పోయిందంటే, పగలే రాత్రిగా మారిపోయి నక్షత్రాలు కన్పించాయి” అని చెప్పాడు.[2]

చరిత్రలోని అత్యంత విషాదకరమైన సంఘటనా కాలంలో, సూర్యుని వెలుగు యొక్క ఉల్లాసాన్ని దేవుడు అద్భుతరీతిగా తొలగించి, తన లోకంపైన దుఃఖ వస్త్రాన్ని ధరింప జేశాడు. మధ్యాహ్నమునుండి మూడు గంటలవరకు, పరలోకపు దుఃఖము యొక్క నల్ల ధ్వజాన్ని దేవుడు ప్రదర్శించాడు.

**సిలువ**

సిలువ అనేది “X” (*crux decussata*, “సెంట్. ఆంద్రేయ సిలువ”), “T” (*crux commissa*, “సెంట్. అంతోని సిలువయో”), “✝” నిలువ కొయ్యకు ఎత్తుగానే ఉందో (*crux immissa*), లేక “I” (*crux simplex*) అనేదో అన్నట్టు చర్చించబడుతుంది. పిలాతు వ్రాయించిన తలపై విలాసం (మూడు భాషలలో వ్రాయించిన పలు అక్షరాల బోర్డు) నిలువ కొయ్య అడ్డ కొయ్య కంటె ఎత్తుగా ఉండాలన్నట్టు సూచిస్తుంది, అది *crux immissa* లేక *crux simplex* అయ్యుండాలి. సాధారణమైన అభిప్రాయాన్ని బట్టి అది *crux immissa* అయ్యుంటుంది.

శరీరానికి సపోర్టుగా పెగ్ ఒకటి బిగించబడిందని కొందరు అభిప్రాయపడతారు గాని అది జరిగి యుండకపోవచ్చు. ఆయన శరీరము యొక్క బరువు చేతుల మేకులను లాగునంతగా ఉన్నందున అతనిని బాధించినవారికి ఆనందం కలిగించియుండవచ్చు.

**ఏలీ – ఏలీయా**

ప్రభువైన యేసు “ఏలీ, ఏలీ,” (“నా దేవా, నా దేవా”) అని పిలిచినప్పుడు, “ఏలియాస్, ఏలియాస్” (“ఏలీయా, ఏలీయా”) అన్నట్టు కొందరు అంటారు. ఆయన పెద్ద కేక వేసినా, మాటలు స్పష్టంగా ఉండలేక పోవచ్చు. ప్రక్కన నిలిచినవారి అపార్థం ఎక్కువయ్యింది. “అది భాష ఎరుగనందున కాదు, కాని యేసు యొక్క ఉచ్చరణ స్పష్టంగా ఉండనందున” అని జె. డబ్ల్యు. మెగార్వే అన్నాడు.[3] ప్రభువు సిలువమీద దాదాపు ఆరుగంటలు ఉన్న కారణాన అది నిజమై యుండవచ్చు. రక్తం ఎక్కువ పోవడం వల్లను, చాతి కండరములు గొప్ప ఒత్తిడికి లోనగుటవలనను, ఆయన చాపబడిన చేతులవలనను ఆయన మాటలు స్పష్టంగా లేకపోయి ఉండవచ్చు.

**నీరు మరియు రక్తము**

డబ్ల్యు. రాబర్ట్సన్ నికోల్ – యేసు ప్రక్కలో పొడవబడిన బల్లెము ఇనుముతో చేయబడి అండాకారంలో, మానవ హస్తమంత వెడల్పున ఉండి యుండాలని అంటాడు.[4] ఆయన ప్రక్కలోనుండి నీరు రక్తము కారిందంటే ఆయన పెరి కార్డియం గుచ్చబడి

యుంటుందని ఆల్బర్ట్ బార్‌నెస్ అంటాడు. "ఈ పొర (పెరి కార్డియం) నీళ్లను పోలిన ఒక పదార్థం కలిగి ఉంటుంది, అది మానక తిరిగి గుండెను ఎండి పోకుండ చేస్తుంది."[5]

"క్రీస్తు మరణానికి భౌతికమైన కారణం" అంటూ డా. విలియమ్ ష్రౌడ్ బహుగా నేరైన మరియొక సిద్ధాంతాన్ని చెప్పాడు. ష్రౌడ్ ప్రకారం, యేసు అక్షరార్థంగా గుండె బల్లెపు పోటుకు ముందే సహజంగా పగిలి చనిపోయాడట. అందువలన, సహజంగానే పెరికార్డియం అనే పొరలో రక్తం చేరుకుందట. ఈ రక్తము ఎక్కువ ద్రవంగాను, ఎక్కువ గట్టియైన భాగాలుగా విడిపోయిందట. పెరికార్డియం అనే పొరకు బల్లెంతో చిల్లు బడగానే, రక్తమంతా కారిపోయిందట. ఎముకలు విరువబడకుండ బల్లెం (*logche*) ఎలా ఆయన ప్రక్కలో దూరింది? ఒకవేళ అది ప్రక్కటెముకల గూడు క్రిందనుండి పొడువబడిందేమో.

## సిలువను స్థిరపరచడం

### స్వతంత్రమైన వర్ణనలు

**సిలువ వేయబడిన సమయము.** ఆరు గంటల వేళకు యోహాను 19:14 ప్రభువును పిలాతు న్యాయ స్థానము వద్ద నిలిపినట్టు ఉంటే, మూడు గంటలకు ముందుగానే ఆయన సిలువపైనున్నట్టు మార్కు 15:25–33లో ఉందని కొందరన్నారు. ఏదియెలాగున్నా, యోహాను రోమీయుల కాల కొల ప్రమాణాన్ని వాడుతున్నాడని (యోహాను 20:19లో సూచించినట్టు) మార్కు యూదుల ప్రమాణాన్ని సూచించినట్టు ఒకడు ఆలోచింప గలిగినట్టయితే అక్కడ సమస్య ఏమీ లేదు. ఉదయం 6 గంటలకు ప్రభువు పిలాతు కోర్టులోనే ఉన్నారు, సిలువపై తొమ్మిది గంటలప్పుడు ఉంచబడ్డాడు. మధ్యాహ్నం (యూదుల ఆరవ గంటవరకు) అంటే, అప్పటికి సిలువపై మూడు గంటలున్నాడని. మార్కు, యోహాను సువార్త రచనలలో విరుద్ధ భావం లేదు. కాని, వారి మధ్య ఉన్న వ్యత్యాసం ఒకదానికొకటి స్వతంత్రంగా వ్రాయబడ్డాయనడానికి అవి రుజువుగా ఉన్నాయి.

**చేదు, బోళము.** యేసు రుచి చూచి నిరాకరించినది చేదు అని మత్తయి అంటుంటే, అది బోళము కలిగియున్నదని మార్కు అంటున్నాడు గనుక అందులో పరస్పర భేదముందని కొందరంటున్నారు. ఏదియెలాగున్నా, సిలువలో ఆరు గంటలసేపు వ్రేలాడుతుండగా ఒకటికంటె ఎక్కువైన ద్రాక్షారసపు కలబోతలు యిచ్చే అవకాశముంది. వాస్తవంగా యోహాను 19:28–30 నుండి, ఆయన మరణానికి కొంచెం ముందుగా చిరక ఆయనకు అందింపబడినట్టు కన్పిస్తుంది.

ఒకవేళ మత్తయి, మార్కులు ఒకే సంభవాన్ని గూర్చి మాట్లాడుతున్నా, "చేదు" అనేది చేదైన బోళమే కావచ్చు. బోళము సువాసనకు, ఎక్కువైన చేదు రుచికి పేరుగాంచింది. *murr* (చేదు) అనే అరబ్బీ పదంనుండి "myrrh" అనే ఆంగ్లపదం వచ్చింది.

చేదుగా చేయబడిన పదార్థం ఏదో మత్తయి మనకు తెలుపలేదు. మార్కు ప్రత్యేకంగా ఆ చేదు ఏ మూలంనుండి వచ్చిందో తెలిపాడు. మత్తయి, మార్కుల మధ్య పరస్పర వైరుధ్యాన్ని కనుగొనే దానికి బదులు, అవి స్వతంత్రంగా వ్రాయబడిన రచనలు అనే విషయాన్ని తిరిగి కనుగొంటున్నాం.

**నాలుగు విలాసాలు.** పిలాతు వ్రాసిన విలాసం నలుగురు సువార్త లేఖకులు నాలుగు విధాలుగా వ్రాసేటప్పటికి తలపై విలాసం "తలకొక రకం" అని కొందరు తప్పు పట్ట చూచారు. ఏదియేలాగున్నా, ప్రతిపాదనలు ఆయా మాటలలో తర్జుమా చేయబడినా, ఆ విధమైన మాటలు సరిగానే ఉండవచ్చు. మూడు భాషల్లో వ్రాయబడిన ప్రతిపాదనలు ఒకే పదాలను ఉపయోగించారని చెప్పనక్కరలేదు. భావంలో అవన్నీ ఒక్కటే: "యూదుల రాజు." యోహాను మాత్రం దాని పూర్తి రూపాన్ని దాఖలు చేసి యుండగా, తక్కిన ముగ్గురు లేఖకులు దాని భావనను మాత్రమే రికార్డు చేశారు. అందువలన వారి రచనలు స్వతంత్రంగా చేయబడ్డవని రుజువౌతుంది.

**దేవాలయమును పడగొట్టుట.** " –దేవాలయమును పడగొట్టి మూడు దినములలో కట్టువాడా, నిన్ను నీవే రక్షించుకొనుము ..." (మత్తయి 27:40) అనే మాటల్లో స్వతంత్ర్యమైన రచనలకు రుజువు కన్పిస్తుంది. ఈ ప్రతిపాదన మత్తయి, మార్కులో కన్పిస్తుంది; ఇది సిలువ వద్ద ఉన్న అపహాసకులనుండి వచ్చింది. గతంలో ప్రభువు చెప్పిన దానిని అపహాసకులు ఉపయోగించినట్టున్నారు, గాని ఆ విషయం ప్రభువు ఎక్కడ చెప్పారని మత్తయి మార్కులో వెదకడం నిష్ప్రయోజనం. ఈ విషయాన్ని యోహాను సిలువ వేయబడిన సందర్భంలో ఉపయోగించకపోగా, యోహాను 2:19లో ప్రభువు ఈ మాటలు ఎక్కడ చెప్పారో సూచించబడుతుంది.

## స్థిరమైన ప్రవచన వాక్యము

ప్రవచింపబడిన సంఘటనల నెరవేర్పు క్రొత్త నిబంధన లేఖకులచే ఉపయోగింపబడిన సువార్త యొక్క ప్రధాన రుజువులై యున్నాయి. సిలువ వేయబడడానికి సంబంధించి కనీసం పదకొండు ప్రవచనాలున్నాయి. వాటిలో కొన్నింటిని మనం యింతకుముందే చర్చించాం:

1. బాధను సహించువాడు ఎదిరించడు
   (యెషయా 53:7; యోహాను 18:8; 1 పేతురు 2:23, 24)
2. మరణ విధానము
   (కీర్తన. 22:16; జెకర్యా 12:10; యోహాను 12:32, 33; 18:31, 32; 19:37 లను కూడా చూడు)[6]
3. అక్రమకారులతో – నేరస్థులతో
   (యెషయా 53:12; మార్కు 15:28)
4. వస్త్రములు పంచుకోబడ్డాయి
   (కీర్తన. 22:18; యోహాను 19:23–25)[7]
5. అపరాధులకొరకు విజ్ఞాపనం
   (యెషయా 53:12; లూకా 23:34)
6. ఆశ్చర్యార్థకము
   (కీర్తన. 22:1; మత్తయి 27:46)

7. నిందించే రిమార్కు
   (కీర్తన. 22:7, 8; మత్తయి 27:39-44)
8. గాల్ (చేదు) (కీర్తన. 69:21; మత్తయి 27:34)
9. చిరక (కీర్తన. 69:21; యోహాను 19:28-30; KJV)
10. ఆత్మను అప్పగించడం
   (కీర్తన. 31:5; లూకా 23:46)
11. ఎముకలలో ఏదియు విరువబడదు (కీర్తన. 34:20; యోహాను 19:36)

## సిలువ యొక్క ఫలితం

సిలువ వేయడమంటే మేకులు పెట్టి కొయ్యకు బిగించడం. క్రీస్తు ప్రభువు సిలువకు సంబంధించి, ఆయన మొత్తబడి, బాధింపబడి, గాయపరచబడి, పొడవబడినవాడు అని దాఖలు చేయబడింది (యెషయా 53:3-7). ఆయన ప్రాణం శ్రమనొందింది. మత్తు కలిగించే పానీయం ఆయనకు యివ్వబడింది, ఆయన దానిని నిరాకరించాడు. ఎడతెగని కఠోరమైన బాధను ఆయన సహించాడు, ఎందుకంటే "తండ్రి నా కనుగ్రహించిన గిన్నెలోనిది నేను త్రాగకుందునా?" అని ఆయన ముందుగానే చెప్పాడు (యోహాను 18:11).

భౌతికమైన బాధతోపాటు, తిరస్కారము, అవమానము, అపహాస్యాన్ని ఆయన సహించాడు. ఆయన సంపూర్ణంగా కాకపోయినా, చాలవరకు దిగంబరిగా చేయబడి బహిరంగంగా నీచపరచబడ్డాడు. ఆయన మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా (ఫిలిప్పీ. 2:8) నింద, వ్యసనములను కూడా సహించాడు. సిలువ వేయడమనేది హంతకులకు, దోపిడిగాండ్రకు, పరదేశులకు నియమింపబడింది.

భౌతికమైన బాధ, అవమానము మానసిక వేదనకంటెను, ప్రభువును అతి మిక్కిలిగా గాయపరచింది దేవునిచే విడనాడబడడం. దప్పికతో, అత్యుష్ణ రోగముతో, మొద్దుబారిన పెదవులతో కావచ్చు, అయినా దేవుడు తన్ను ఎందుకు విడనాడాడో పెద్ద కేకవేసి అడిగాడు. తన తండ్రిని నిరంతరం ఆనందింపజేసిన ఆయనను వదలి పెట్టడానికి యిష్టం లేనప్పటికీ దేవుడు సిలువపైనుండి తిరిగి ఆయనను క్లెయిమ్ చేసి ఉన్నట్టయితే, అందరు నశించిపోయి ఉండేవారే. ఇతరులకై నింద మోయువారు ఎవరో కావాలి, ఎవరో ఒకరు పాపముగా చేయబడాలి. దేవుని యొక్క ప్రియ తనయుడుగా సర్వ లోకపాపము ఆ కొయ్యమీద వ్రేలాడదీయబడగా, దేవుడు ఆ దృశ్యాన్ని చూడ నొల్లనివాడై విడనాడవలసివచ్చింది. ఆయన పరిశుద్ధత, ఆయన నిష్కళంకము పాపాన్ని సహింపజాలదు. మ్రానున వ్రేలాడదీయబడిన వాడు దేవునికి శాపగ్రస్థుడు (గలతీ. 3:13). మరణమగునంతగా యేసు తన ప్రాణమును ధారపోయగా దేవుడు పగటి వెలుగును కొట్టి పారవేసి, ఆయనను విడనాడాడు.

బాధ, అవమానము, పాపముయొక్క స్వరూపమంతా - దానియంతటికి ఎవరు

పాత్రులో వారి పక్షంగా, వారి కొరకు ప్రభువైన యేసు తానే భరించునట్టుగా తన్ను తాను బలవంతపెట్టుకున్నాడు! తాను కోరుకుంటే, దాన్ని తప్పించుకో గలిగేవాడే; దేవదూతల యొక్క వ్యూహములను ఆయన పిలువగలిగేవాడే. ఇతరులను రక్షించగల ఆయన తన్ను తాను రక్షించుకోలేడు అనేది అసత్యం; ఆయన తన్ను తాను రక్షించుకోగలిగే వాడే. అపహాసకులు ఉద్దేశింపని భావంలో, వారి మాటలు నిజం: మానవాళిని పాప మరణములనుండి ఆయన రక్షించగోరితే, తన్ను తాను రక్షించుకోలేడు. ఆయన దాన్ని కోరుకోవలసియుంటుంది, ఇతరులు జీవించునట్లు ఆయన తన ప్రాణాన్ని పోగొట్టుకో గోరాడు. వేరే మార్గాన్ని చూడమని ఆయన తన తండ్రిని అడిగాడు – అది సాధ్యమై ఉన్నట్టయితే, తన కుమారుని కొరకు దేవుడు చేసేవాడే – అయితే మానవాళి పట్ల ఆయన ప్రేమ ప్రధానమైనది.

కేవలం లక్ష్యపెట్టినవారి కొరకు మాత్రమే కాదు, ఏమియు తెలియని వారికొరకు, దూరస్థులకొరకు, పాపులకొరకు, తిరుగుబాటు చేసినవారికొరకు, నశించిన నాశన పాత్రులకొరకు, దేవుడులేని, నిరీక్షణలేని వారికొరకు కూడా క్రీస్తు ప్రభువు శ్రమనను భవించారు. అది ప్రేమాతిశయం; మర్త్యుల మాటలు ఎంత అల్పంగా దాన్ని వర్ణించ గలుగుతాయి!

## ముగింపు

క్రీస్తు యొక్క సిలువ శక్తివంతమైనదియు జయించునదియునైయుంది, అయినా మనం కూడా సిలువ వేయబడకపోతే, అందులో ప్రదర్శింపబడిన ప్రేమ వ్యర్థపరచబడి, నిష్ప్రయోజనమై పోతుంది. మన శరీరేచ్ఛలు చంపబడక పోయినట్లయితే, క్రీస్తు యొక్క సిలువ సహితం మనలను రక్షింపనేరదు (రోమా 8:13 చూడు). ప్రాచీన పురుషుడు సిలువ వేయబడకుండ, బాప్తిస్మమందు తిరిగి లేచుట అనే రమ్యమైన కార్యక్రమం కేవలం వ్యర్థం! (రోమా 6:3–6 చూడు). నిజ క్రైస్తవులు క్రీస్తుతో కూడ సిలువ వేయబడినవారే (గలతీ. 2:20).

---

సూచనలు

[1]C. G. Wilke and Wilibald Grimm, *A Greek-English Lexicon of the New Testament,* trans. and rev. Joseph H. Thayer (Edinburgh, Scotland: T. & T. Clark, 1901; reprint ed., Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1973), 120. [2]Albert Barnes, *Matthew and Mark,* Notes on the New Testament (N.p., 1949 reprint, Grand Rapids, Mich.: Baker Book House, 1974), 312. [3]J. W. McGarvey, *Matthew and Mark,* The New Testament Commentary, vol. 1 (N.p., 1875; reprint, Delight, Ark.: Gospel Light Publishing Co., n.d.), 246. [4]Marcus Dods, "The Gospel of St. John," in *The Expositor's Greek Testament,* ed. W. Robertson Nicoll, vol. 1 (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1951), 859. [5]Albert Barnes, *Luke and John,* Notes

on the New Testament (N.p., 1949; reprint, Grand Rapids, Mich.: Baker Book House, 1975), 374. [6]యూదులు మరణ శిక్ష విధించేది రాళ్లతో కొట్టి చంపడమైయుండగా, ప్రభువైన యేసు సిలువ వేయబడతాడనే ప్రవచనాలను ఆలోచించడం బహు విశేషంగా ఉంటుంది. [7]ఈ ప్రవచనము బహు ముక్కు సూటిగా ఉంటుంది – ఎలాగంటే, వస్త్రాలు పంచుకొనడాన్ని గూర్చి తెలిపింది, పైగా ఆయన అంగీకొరకు చీట్లు వేసిన సంగతిని కూడా సూచించింది.